

18వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





సోమవారం 20 జనవరి 2025 పేజీలు 8


## అర్హులైన ప్రతి ఒక్కరికి

# రేషన్ కార్డులు

### జారీకి ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని,ప్రజల ఆకాంక్షలు,ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారంచుట్టిందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి రేషన్ కార్డును అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే ఉన్న కార్డులు కొనసాగుతాయని, కులాల సర్వే జాబితా ధృవీకరణ ఆధారంగా రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంపినట్లు ఆయన చెప్పారు. నిర్ణీత ధృవీకరణ తర్వాత,అర్హులైన సభ్యులందరికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయబడతాయని, ధీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ధృవీకరణ ప్రక్రియ కేవలం కుల సర్వే జాబితాకే పరిమితంకాదని, మీ-సేవలో 2,05,019 మంది సభ్యులు చేర్పులకోసం,ధీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 1,22,255 దరఖాస్తులను కూడా అర్హత ప్రమాణాల ఆధారంగా పరిశీలిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజా పాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను అర్హతా ప్రమాణాల ప్రకారంగా పరిశీలిస్తున్నట్లు,ప్రస్తుత కులగణన జాబితా పరిధిలోకి రానివారు లేదా ఇప్పటికే సమర్పించిన సభ్యుల చేరిక దరఖాస్తు కొత్త కేసులు,పైన పేర్కొన్న జాబితాల్లో ఏది పరిధిలోకి రానివారు, కొత్త రేషన్‌కోసం వార్డు సభ సమావేశాల్లో తాజా దరకాస్తులను సమర్పించవచ్చుఅని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని అర్హులైన ,అవసరమైన వ్యక్తులందరికి రేషన్ కార్డులను అందించడానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వార్డు సభల తర్వాత ఏవరైనా మిగిలిపోయినచో ప్రజా పాన సేవ కేంద్రాల్లో దరఖాస్తులను సమర్పించవచ్చని,రేషన్ కార్డుల జారీ నిరంతరం సాగే ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ

# పార్టీని బలోపేతం చేయాలి

### చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



మియాపూర్,మేజర్ న్యూస్ : పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తూ రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ గెలువుకోసం కృాషి చేస్తూ, అధికారంలోకి తీసుకురావడం కోసం కీలక పాత్ర పోషించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. బంజారాహిల్స్ లోని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కార్యాలయంలో మియాపూర్ , మాదాపూర్ , కొండాపూర్ డివిజన్ లోని పలువురు తెలుగుదేశం పార్టీ నుంచి నల్లూరి పట్టాభి రామ్, కనికంటి ప్రభాకర్ రావు ,అంకమ్మ చౌదరి, బ్రహ్మ, వెంకటేష్, శ్రీకాంత్, ప్రభాకర్ రెడ్డి ,సాగర్, నరసింహ మొదలగు వారు భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రవికుమార్ యాదవ్ లు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో చేరిన వారికి అభినందనలు తెలియజేశారు. పార్టీ ఆదేశాల మేరకు సిద్ధాంతాలకు కట్టుబడి, నిబద్ధతతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృాషి చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు జరిగినా పార్టీ గెలువు కోసం కృాషి చేస్తూ, అధికారంలోకి తీసుకురావడానికి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాధాకృాష్ణ యాదవ్, ఎల్లేష్, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, జితేందర్, వంశీ రెడ్డి, సీనియర్ నాయకులు మాణిక్ రావు, రెడ్యానాయక్,శివ, రవీందర్ ,రత్నం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై తలసాని తప్పుడు ప్రచారం

### బన్సీలాల్ పేట్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ప్రజలను తప్పుదోవపట్టించే తలసాని మాటలను ఖండించిన డివిజన్ కాంగ్రెస్ నేతలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: సనత్ నగర్ నియోజకవర్గంలో భాగమైన బన్సీలాల్ పేట్ డివిజన్లో రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్త అధ్వాన్నంగా, దయనీయస్థితిలో ఉన్నాయనీ, ఈ సమస్యలు చాలా సంవత్సరాలుగా కొనసాగుతున్నాయనీ డివిజన్ ఎస్.సి .సెల్ చైర్మెన్ జి.ఎల్.రమేష్ మీడియా ప్రెస్ మీట్ లో అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం 2021 మరియు 2023లో రెండు సార్లు నిధు లు అప్పటి బీఅరెస్ ప్రభుత్వ అధ్వర్యం లో కేటాయించుకుని రోడ్లు, డ్రైనేజీల మరమ్మత్తులకై బోయిగూడలో

మిగతా 2లో

# నిఘా వ్యవస్థతోనే భద్రత

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని, నిఘా వ్యవస్థతోనే భద్రత అని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ గురుమూర్తి నగర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో కాలనీలో భద్రతను పెంపొందించడంతోపాటు నేరాల నియంత్రణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలా నగర్ సీఐ నర్సింహా రాజు, ఎస్సై రాం నారాయణ, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ మహిళా నాయకురాలు రాణి, నాయకులు ఓంకార్, మురుగేష్, ఓంకార్, కరణ్, బాలకృాష్ణ, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు కీర్తి పురస్కారానికి ఎంపికైన కవి, జర్నలిస్టు మోటూరి నారాయణ రావు



చందానగర్,మేజర్ న్యూస్ : తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి కవి, జర్నలిస్టు డాక్టర్ మోటూరి నారాయణ రావు తెలుగు కీర్తి పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ ఛైర్మన్, ప్రపంచ తెలుగు సాహిత్య , సాంస్కృతిక అకాడమీ ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, ఆ సంస్థ జాతీయ అధ్యక్షురాలు కొల్లు రమావతి ఒక ప్రకటనలో తెలిపారు . తెలుగు భాషా , సంస్కృతి, తెలుగు వైభవం , తెలుగు సాహిత్యం, తెలుగు కళల పరిరక్షణ కోసం నిరంతరాయంగా పనిచేస్తూ.. సాహిత్య, సామాజిక సేవా ప్రభంజనం సృష్టిస్తున్న శ్రీ శ్రీ కళా వేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ,బుక్ ఆఫ్ రికార్డ్స , వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 21 వ తేదీన విజయవాడలో శ్రీ కౌత పూర్ణానంద విలాస్ కళా వేదికపై జరిగే జాతీయ సమావేశంలో తెలుగు కీర్తి పురస్కారం అందుకోనుండటంపై కవి మోటూరి నారాయణ రావు హర్షం వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మకమైన తెలుగు కీర్తి ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసిన శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ ఛైర్మన్, ప్రపంచ తెలుగు సాహిత్య , సాంస్కృతిక అకాడమీ ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్,ఆ సంస్థ జాతీయ అధ్యక్షురాలు కొల్లు రమావతి లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# నీటి సరఫరాలో సమస్యల పరిష్కారానికి చర్యలు : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తాగు నీటి సరఫరాలో నెలకొన్న సమస్యల పరిష్కారా నికి తగు చర్యలు తీసుకుంటానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధి లోని జవహర్ నగర్ లో గత కొద్ది రోజులుగా లో-ప్రెజర్ తో నీటి సరఫరా జరుగుతుండ టంతో తాము తీవ్ర ఇబ్బందు లు పడుతున్నామని ఈ సమస్యను పరిష్క రించాలని స్థానికులు, కార్పొరేటర్ కు మొర పెట్టుకున్నారు.దీనికి స్పందించిన కార్పొరేటర్, వెంటనే ఈ సమస్యను జలమండలి అధికా రుల దృష్టికి తీసుకెళ్లారు.ఆదివారం జవహర్ నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్, జలమండలి సిబ్బంది చేత వాల్ ఏర్పాటు చేయించారు. తమ కాలనీలో నీటి సమస్య ను పరిష్కరించినందుకు కాలనీవాసులు, కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ సొసైటీ అధ్య క్షుడు నారాయణ, సెక్రటరీ జాన్, ఉపాధ్యక్షు లు కాశీరెడ్డి, ట్రెజరర్ ముత్యం రెడ్డి, మెంబర్స్ శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, జగన్ మోహన్ రెడ్డి, భాస్కర్, మల్లేష్ గౌడ్, బాలకిషన్, మాధవి, లక్ష్మి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు



# పాత సామాను పేరుతో లక్షల్లో సంపాదిస్తూ..ప్రభుత్వ పన్నుకు ఎగనామం..!


- ఆమనగల్లు పట్టణంలో ఎలాంటి అనుముతులు లేకున్నా విచ్చలవిడిగా స్క్రాప్ దుకాణాలు
- పాత సామాను ముసుగులో లక్షల రూపాయల జీరోదందా కొనసాగుతున్నా అతీగతిలేని అధికారులు
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి సుంకం కట్టకుండానే కోట్లు గడిస్తున్న వ్యాపారులు
- సంబంధితశాఖల అధికారులు తనిఖీలు నిర్వహించి జీరో దందాను అరికట్టాలంటున్న స్థానికులు





ఆమనగల్లు, మేజర్న్యూస్ (జనవరి 19): పట్టించుకునేవారు కరువై ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో పాతసామాను కొనుగోలు దుకాణాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. కాగా ప్రధాన రహదారుల పక్కన, నిర్మానుష్యప్రాంతాల్లో ఏర్పాటుచేసుకుంటున్నారు. ప్రభుత్వానికి ఒక్కపైసా కూడ పన్ను చెల్లించకుండానే జీరో దందా నిర్వహస్తూ కొందరు స్క్రాప్ దుకాణదారులు యేటా లక్షల రూపాయలు వెనుకేసుకుంటున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రధానంగా ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఒకటి రెండు అనుమతి పొందిన దుకాణాలు మినహా చాలచోట్ల విచ్చలవిడిగా వెలిసిన ఈ దుకాణాలలో పాత ఇనుపసామానుతో పాటు ఖాళీ సీసాలు, పేపర్ ఇతర చెడిపోయిన ప్లాస్టిక్, ఇనుము, ఫైబర్ వస్తువులను నామమాత్రపు ధరలకు కొనుగోలు చేస్తూ వారానికోమారు లారీలు, డిసిఎంల ద్వారా హైద్రాబాద్కు తరలించి హోల్సెల్గా ఎక్కువ ధరలకు విక్రయిస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవల మండలంలోని కొన్ని షాపుల నిర్వాహకులు ఒక వాహనం స్క్రాప్లోడ్ను తరలించి లక్షల రూపాయలు ఆర్జించినట్లు విశ్వసనీయ సమాచారం. కాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి పన్నులు చెల్లించకుండానే, ప్రభుత్వం ద్వారా ఎలాంటి అనుమతి పొందకుండానే పాత ఇనుప సామాను ముసుగులో కొనసాగుతున్న చీకటి దందాను అరికట్టాల్సిన సంబంధితశాఖల అధికారుల తనిఖీలు ఆమనగల్లులో మచ్చుకైనా కానరావడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ అనుమతి లేకుండ కొనసాగుతున్న స్క్రాప్ దుకాణాలను మూసివేయించేలా చర్యలు చేపట్టాలని ఆమనగల్లు మండల ప్రజలు కోరుతున్నారు.

## వేసవి శిక్షణా శిబిరాల కరపత్రాలు ఆవిష్కరణ



ఆమనగల్లు, మేజర్న్యూస్ (జనవరి 19): వందేమాతరం ఫౌండేషన్, శృతిలయ కల్చరల్ అకాడమిల సంయుక్త ఆధ్వర్యంలో 8 జిల్లాలో నిర్వహించనున్న 30 వేసవి శిక్షణా శిబిరాలకు సంబంధించి రూపొందించిన ప్రచార కరపత్రాలు, వాల్పోస్టర్లను శనివారం త్రిదండి చిన్న జీయర్స్వామి చేతులమీదుగా ఆవిష్కరించినట్లు శృతిలయ కల్చరల్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు దార్ల చిత్తరంజన్దాస్ తెలిపారు. ఈ సందర్భంగా వేసవి శిక్షణా శిబిరాల నిర్వహణగురించి చిన్నజీయర్ స్వామికి వివరించడంతో అభినందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శృతిలయ కల్చరల్ అకాడమి జనరల్ సెక్రెటరీ వనం విజయ్ కుమార్, జోనల్ ఇన్చార్జిలు శ్రీరామ్, జంగయ్య, రాజేష్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారని చిత్తరంజన్దాస్ తెలిపారు.

# ఎదిర గ్రామంలో అక్రమ మద్యం పట్టివేత

జిల్లేడు చౌదరిగూడ,జనవరి19(మేజర్ న్యూస్): మండల పరిధిలోని ఎదిర గ్రామంలో అక్రమ మద్యం పట్టివేసినట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు. గ్రామానికి చెందిన ఈడిగి సుధాకర్ అనే వ్యక్తి అక్రమంగా మద్యం నిలువ పెట్టినట్లు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం రాత్రి దాడి చేసి మద్యం స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. 132 బీర్లు, 9 విస్కీ బాటిళ్ళు, 109 లీటర్ల మద్యం స్వాదీనం చేసుకున్నట్లు చెప్పారు. మద్యం విలువ రూ. 47 వేల విలువ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్ షాపుల్లో అక్రమంగా మద్యం అమ్మకాలు జరుగడం వల్ల అలజడులు జరుగుతున్నాయని అన్నారు. బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేలుడు పదార్థాలు నిల్వవుంచిన మైన్స్ సూపర్వైజర్ అరెస్ట్ - రిమాండ్కు తరలింపు

కడ్తాల్ మండలం చల్లంపల్లి శివారులోని సర్వే నెంబర్ 82లోని మైన్స్ లో ఎలాంటి అనుమతి లేకుండ 13 కట్టల డిటోనేటర్లు నిల్వ వుంచిన మైన్స్ సూపర్వైజర్ను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు సి.ఐ శివప్రసాద్ తెలిపారు.

# తిరుమల నగర్ కాలనీలో నూతన కమిటీ ఎన్నిక




బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 19): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని తిరుమల నగర్ కాలనీ అసోసియేషన్ ఫేస్ 1ఏ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. కాలనీ గౌరవ అధ్యక్షులు ఆగమయ్య, అధ్యక్షులు యాసాని రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బి నరసింహ, జనరల్ సెక్రెటరీ ఎన్ శ్రీనివాసచారి, కోశాధికారి వై వెంకట్ గౌడు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ భాస్కర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ టి. కిరణ్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సైదుల్ యాదవ్, పాండు నాయక్, దయాకర్ రెడ్డి, అంబేద్కర్, సంతోష్ లతో నూతన కార్యవర్గాన్ని ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ... కాలనీ సమస్యలు మా దృష్టికి వచ్చిన వెంటనే తీర్చడానికి ఎంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ వసులతోపాటు కార్యవర్గ సభ్యులు అందరు సహకరించాలని అధ్యక్షులు కోరారు.

## ఎల్ ఆర్ ఎస్ సమయం ముగిస్తున్నందున ల్యాండ్ రెగ్యులరైజేషన్ చేసుకోవాలి

## బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 19): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఎల్ ఆర్ ఎస్ (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్) కింద 2020 సంవత్సరంలో వెయ్యి రూపాయల ఫీజు చెల్లించిన వారి యొక్క రిజిస్ట్రేషన్ డాక్యు మెంట్లు లింకు డాక్యుమెంట్లు సమర్పించాలని బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి కోరారు. ఈ నేపథ్యంలో గతంలో 1000 రూపాయలు ఫీజు చెల్లించిన వారు మిగతా ఫీజు చెల్లించి ల్యాండ్ రెగ్యులరైజేషన్ చేసుకోవాలని ఇట్టి స్కీం ముగుస్తున్నందున నగరపాలక సంస్థ ప్రజలకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# అభివృద్ధిపై తలసాని తప్పుడు ప్రచారం

**మొదటి పేజి తరువాయి** :శిలాఫలకం సైతం ఆర్భాటంగా ఏర్పాటుచేసుకున్నారుగానీ పనులనుమాత్రం గాలికొదిలేసారని రమేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇంతకుముందే రోడ్ల మరియు డ్రైనేజ్ వ్యవస్థ కోసం నిధులు ఆమోదించబడినవుడు ఎందుకు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే మరియు కాంట్రాక్టర్ పనులను ఇప్పటివరకు ప్రారంభించలేదు అని ప్రశ్నించారు. ఇది ప్రజల పట్ల ఎం. ఎల్.ఏ.కి ఉన్న అశ్రద్ధ మరియు నియోజకవర్గం మీద నిర్లక్ష్యాన్ని సూచిస్తుంది అని రమేష్ అన్నారు.మరొక నాయకుడు డా.శివకుమార్ లాల్ మాట్లాడుతూ పనులేవో మొదలుపెట్టినట్లు డ్రైనేజీ పైపులవీ వేయకుండా అస్తవ్యస్తంగా తవ్విప డేసి మరింత అధ్వాన్నస్థితికి చేర్చి డివిజన్ ప్రజలకు మరింత అసౌకర్యాన్ని కలు గజేసారని అన్నారు. బీఅరెస్ నాయకులు బడ్జెట్ పై మాత్రమే ఆసక్తి చూపి స్తారు కానీ ప్రజల సమస్యల పరిష్కారం మీద కాదు అని తెలిపారు.ఈ ప్రెస్ మీట్ లో పి. చంద్రశేఖర్, పండు గౌడ్, కృష్ణ ముదిరాజ్, అబ్దుల్ కలీమ్, కె.ఎల్.శ్రవణ్, శ్రీ హరి, కృష్ణప్రసాద్, హరి, సునీల్, మహేశ్, విశాల్ వంటి ప్రముఖ నాయకులు పాల్గొని ఈ సమస్యలపై తమ ఆందోళన వ్యక్తం చేశారు.

# భవన నిర్మాణ రంగంలో మై గ్రేడ్ కార్మికులను నిలువునా మోసం చేస్తున్న బడా కార్పొరేట్

గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 19):బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్న బడ కన్స్ట్రక్షన్ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పని చేస్తున్న మై గ్రేడ్ కార్మికులను కంపెనీలు నిలువునా మోసం చేస్తున్నాయని ఆ కంపెనీ యాజమాన్యాల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశాడుఆదివారం నాడు జరిగిన గండిపేట భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మూడవ మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులకు భవన నిర్మాణ కార్మిక చట్టం ప్రకారం వేతనాలు చెల్లించకుండా మైగ్రేడ్ లేబరును అతి తక్కువ వేతనాలు ఇచ్చి పని చేయించుకుంటూ వారిని ఆర్థికంగా దోపిడీకి గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారులేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు మంచినీళ్లు టాయిలెట్స్ లేక అడ్డాల దగ్గర కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని లేబర్ అధికారులు తక్షణమే అన్ని లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశాడుఈ మహాసభలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మల్లేష్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే చందు యాదవ్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి ప్రసాద్ జిల్లా కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి మహాసభలో పాల్గొని మాట్లాడారుభవిష్యత్తులో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేయాల్సిన కర్తవ్యాలను తీర్మానాలను మహాసభ ఆమోదించినట్లు పర్వతాలు తెలిపారుఈ మహాసభలో మండల నాయకులు స్వామి బాబురావు మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా... 'రన్ ఫర్ భారత్ మాత'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: యువకులలో భారతమాత పట్ల మరింత భక్తి భావం నింపే కార్యక్రమంలో భాగంగా ఆదివారం మల్కాజి గిరిలో నిర్వహించిన "రన్ ఫర్ భారత్ మాత" కార్యక్రమం ఆద్యాంతం ఉత్సాహ భరిత వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా సఫిల్ గూడా మినీ ట్యాంక్ బండ్ నుండి ఈస్ట్ ఆనంద్ బాగ్ చౌరస్తా, అక్కడ నుంచి సుమా రు 5 కిలో మీటర్ల వరకూ రన్ ఫర్ భారత్ మాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో యువత, మహిళలు, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా సాయిధామం పీఠాధి పతి శ్రీశ్రీ రామానంద ప్రభూజి, ముఖ్య వక్తగా ఏబీవీపీ మాజీ జాతీయ అధ్య క్షుడు మురళీ మనోహర్ లు హాజరైనారు. ఈ సందర్భంగా మురళీ మనోహర్ మాట్లాడుతూ..భారతీ యులందరూ తమ మాతృభాషలో రాణించే విధంగా ముందుకు వెళ్ళాలని ఆయన పిలుపునిచ్చారు. కుల ప్రస్తావన లేకుండా శాంతి,సామరస్యత భావంతో సమైక్యంగా ఉండాలని సూచించారు. ఇదే సనాతన ధర్మం చెబుతుందని, దీనికి చక్కటి ఉదాహ రణ ఇటీవల నిర్వహించిన కుంభమేళ అన్నారు. ఈ 5 కిలోమీటర్ల రన్ కార్యక్రమం మనలో ఉన్న సమైక్యతను చాటుతుందన్నారు. మన లో ఎందరో మన దేశ చరిత్ర వైభవం తెలియ క భారతదేశం గురించి తక్కువ చేసి మాట్లా డుతుంటారని,ఇది మంచి పద్ధతి కాదన్నారు. అలా మాట్లాడకుండా మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు, ఔన్నత్యాన్ని చాటి చెప్పాల ని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ...ప్రతి ఒక్కరూ జాతీయ భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. భారతీయ సనాతన ధర్మాన్ని,




మన సంస్కృతీ సంప్రదాయాలను, భావి తరాల వారికి తెలియజేయాల్సిన అవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భాను ప్రకాశ్, బీజేపీ జిల్లా కో–కోశాధికారి జీడి.బాల చందర్ గౌడ్, మౌలాలి డివిజన్ మాజీ అధ్య క్షుడు అనిపెద్ది సాయిబాబు, రాములు,నందు యాదవ్, వెంకట్ యాదవ్, నవీన్, సుకేష్ లతో పాటు స్థానిక యువతి,యువకులు, బాలబాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## 'రాజగోపాల్‌నగర్ లేఅవుట్ లబ్దిదారులకు న్యాయం జరగాలి'

### రాజగోపాల్‌నగర్ అసోసియేషన్ ప్రతినిధులు




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ పరిధిలోని రాజగోపాల్‌నగర్ లేఅవుట్ లోని సర్వేనెం 119 నుంచి 220 వరకు మొత్తం 408 ఎకరాలకు పైగా కోర్టు కేసు పరిధిలో ఉన్న స్థలం కు సంబంధించిన సుమారు 3వేల వరకు ఉన్న లబ్దిదారులు 'రాజగోపాల్ నగ ర్ అసోసియేషన్' సభ్యులు తమకు న్యాయం జరగాలని కోరుతూ ఇందిరాపార్కు వద్ద గల ధర్నా చౌక్‌లో దీక్ష నిర్వహించారు. ఏ.ల క్ష్మీనారాయణ (అధ్యక్షులు), డి.శ్రీనివాస్‌రావు(ఉపాధ్యక్షులు),సందీప్(ప్రధానకార్యదర్శి) ,ఉషారాణి, మాధవి తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. 40యేళ్ళకు పైగా అపరిష్కృతంగా ఉన్న ఈసమస్య పరిష్కారం కావాలని, ప్రభుత్వం చొరవతీసుకుని తమకు న్యాయం చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు డిమాండ్ చేసారు. న్యాయస్థానంలో ఉన్న ఈ స్థల వివాదానికి సంబంధించి తీర్పు కూడా వెలువడబోతుందన్నారు. ఈ లేఅవుట్‌లో అక్రమ నిర్మాణాలపై గతంలో అసోసియేషన్ ఫిర్యాదు మేరకు అధికారులు కూల్చివేసారని తెలిపారు. రాజగోపాల్‌నగర్ లేఅవుట్‌లో ఎలాంటి కట్టడాలు చేపట్టరాదని, ఇండ్లను కొనుగోలు చేయరాదని అసోసేయేషన్‌సభ్యులు తెలిపారు. కబ్జాదారుల బారినపడకుండా ఈ లేఅవుట్‌ను రక్షించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్‌చేసారు.

## గోవులు ,పశువుల గురించి మాట్లాడే బీజేపీ. అల్ కబీర్‌ను మూసివేయాలి, వేలల్లో పశువులవధ : లోక్ దల్



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : దేశ వ్యాప్తంగా పశువుల కొనుగోలు, వాటి మంసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్న ఆల్ కబీర్ సంస్థ దేశ వ్యవసాయానికి పెనుముప్పు అని, భారత జాతీయ లోక్ దళ్ ఆందోళన వ్యక్తం చేసింది. దేశం నుండి ప్రతి రోజు వేలల్లో పశువులను చంపుతూ, వాటి మాంసం విదేశాలకు తరలిస్తున్న నాటి, నేటి బీజేపీ కేంద్ర ప్రభుత్వం చీకటి ఒప్పందాల్లో మునిగాయని, భారత జాతీయ లోక్ దళ్. జాతీయ కార్యదర్శి, తెలంంగాణా, అధ్యక్షులు, పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆదివారం పార్టీ కార్యయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో పుల్లూరు తోపాటు సెంట్రల్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్ రావు లు మాట్లాడుతూ భారత దేశం నుండి ప్రతి రోజూ వేలల్లో బర్రెలు, గోవులు, ఎద్దులు, ఇతర పశువులు విదేశాలకు అక్రమ, అధికారిక పద్దతిలో దేశం లోని పశువుల ఎగుమతి, కేంద్ర సర్కార్ కనుసన్నలోనే జరుగుతోందని పుల్లూరు ఆరోపించారు. ఓ పక్క గోవులను కాపాడాలని బొంకుతున్న కాషాయపు శ్రేణులు గో శాలల నుండి కాభేలాలకు తరలిస్తున్నారని తెలిసిన దేశ వ్యాప్తంగా ఒక్క పోలీసు కేసు నమోదు కాలేదంటే ఉత్తర భారత వ్యాపారులకు రెండు తెలుగు రాష్టాల్లో గో సం రక్ష పేరు తో దోసుకొమ్మని, అధికారికంగా పశువులను అమ్ముకొమ్మని నాటి, నేటి కేంద్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. దేశంలో అత్యధికంగా, పశువుల ఎగుమతి లో మొదటి స్థానం లో ఉన్న ఆల్ కబీర్ సంస్థ, మార్వడీ.. బ్రాహ్మణ సంస్థ అని దేశ ప్రజలకు తెలియదుసని పుల్లూరు విచారం వ్యక్తం చేసారు. దేశ వ్యాప్తంగా ఆవులు, పెద్ద గోవులను, దూడలు, బర్రెలు ట్రాక్కుల్లో వెళుతుంటే, ఒక్కటీ నేటికీ పోలీసులకు, బీజేపీ నాయకులకు దొరకకుండా, కేవలం హైదరాబాద్ లో కి ప్రైవేట్ వ్యక్తులు తరలిస్తున్న పశువుల వశనలే ఎలా దొరుకుతున్నాయో పశువ సంవర్ధక శాఖ కే తెలియాలని, అధికారులు, పోలిసులకు తెలియకుండా పశు వుల రవాణా జరిగే అవకాశం లేదన్నారు. వారికి తెలిసి మూగ జీవాల తరలించడం ప్రజలకు తెలిసిందేనని. గో శాలల పేరుతో ఉత్తర రాష్ట్రాల సంపన్నులు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో వ్యాపారం చేస్తున్నారని, ఇది నిజమని పుల్లూరు స్పష్టం చేశారు. %ణవంష్ట్ర% తించారుదేశం లో పశువుల, గోవులను చంపి, వాటి మాంసన్ని విదేలోని పశువుల సంఖ్య రాబోవు 20 సంవత్సరాలలో పుస్తకాల్లో చూసుకోవలిసిన పరిస్థితి దేశ ప్రభుత్వం చేస్తోందాన్నారు. వధ శాలకు ఎగుమతి చేస్తున్న ఆల్ కబీర్ సంస్థ భారత్ లో ఏకైక పెద్ద గోవులు, బర్రెలు, ఎద్దులు, పసి గోవులను విదేశాలకు ఎగుమతి చేసే సంస్థ అధిపతి, హిందువు. బీజేపీ సభ్యుడు. ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వ దంద్వ నీతులు అని పుల్లూరు ఈసదించారు.దేశం లోంచి ఒక్క పశువుకూడా వదకు గురి కావొద్దని. ఇక జరిగితే చట్టాలప్రకారం, సుప్రీం కోర్ట్ ను ఆశ్రయిస్తామని పుల్లూరు కేంద్రం ప్రభుత్వాన్ని హెచ్చ సారించారు.

# సమగ్ర సర్వేను బహిర్గత పరచాలి

▶▶ సమగ్ర సర్వే ప్రకటించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

▶▶ బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే వివరాలను తక్షణమే బహిర్గతం చేయాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చే శారు. సమగ్ర సర్వే వివరాలను రాష్ట్ర ప్రభుత్వం నెల రోజులలోపు సర్వే వివరాలను ప్రకటిస్తామని చెప్పి రెండు నెలలు గడుస్తున్నా కూడా సర్వే వివరాలను ప్రకటించకుండా జాప్యం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ హామీని అమలు పరచాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## అంబేద్కర్, బాబుజగ్జీవన్ రాం విగ్రహాలకు పూలమాల సమర్పణ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రతి ఆదివారం నిర్వహించే జ్ఞానమాల కార్యక్రమంలో భాగం గా (రెండవ వారం) మల్కాజిగిరి చింతల్ బస్తీలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపేందర్, గఫూర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మా సమస్యలపై ద్రుష్టి పెట్టండి.


సోమాజిగూడ /మేజర్ న్యూస్ : సనత్ నగర్ నియోజకవర్గంలో భాగమైన బన్సీలాల్ పేట్ డివిజన్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్త అధ్వాన్నంగా, దయనీయస్థితిలో ఉన్నాయనీ, ఈ సమస్యలు చాలా సంవత్సరాలుగా యధాతధంగా కొనసాగుతున్నాయనీ డివిజన్ ఎస్.సి.సెల్ చైర్మెన్ జి.ఎల్.రమేష్ మీడియా సమావేశంలో వివరించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం 2021, 2023లో అప్పటి బీఅరెస్ ప్రభుత్వ అధ్వర్యంలో రెండు సార్లు నిధులు కేటాయించుకుని రోడ్లు, డ్రైనేజీల మరమ్మత్తులకై బోయిగూడలో శిలాఫలకం సైతం ఆర్భాటంగా వేయించారు. కానీ పనులను మాత్రం గాలికొదిలేసారని జి ఎల్ రమేష్ పేర్కొన్నారు. ఇంతకుముందే రోడ్లు డ్రైనేజ్ వ్యవస్థ కోసం నిధులు ఆమోదించబడినవుడు ఎందుకు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే, కాంట్రాక్టర్ పనులు ఇప్పటివరకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. ఇది ప్రజల పట్ల ఎం.ఎల్.ఏ.కి ఉన్న నిర్లక్ష్యం చిన్నచూపని పేర్కొన్నారు. ఇది నియోజకవర్గం పై ఆయన నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని రమేష్ ఆరోపించారు. మరొక నాయకుడు డా. శివకుమార్ లాల్ మాట్లాడుతూ పనులేవో మొదలుపెట్టినట్లు డ్రైనేజీ పైవులవీ వేయకుండా అస్తవ్యస్తంగా తవ్విపడేసి మరింత అధ్వాన్నస్థితికి చేర్చి డివిజన్ ప్రజలకు మరింత అసౌకర్యాన్ని కలుగజేసారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఅరెస్ నాయకులు బడ్జెట్ పై మాత్రమే ఆసక్తి చూపిస్తారు కానీ ప్రజల సమస్యల పరిష్కారం మీద కాదని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో పి. చంద్రశేఖర్, పండు గౌడ్, క్యూఎష్ణ ముదిరాజ్, అబ్దుల్ కలీమ్, కె.ఎల్.శ్రవణ్, శ్రీ హరి, క్యూఎపాప్రసాద్, హరి, సునీల్, మహేశ్, విశాల్ వంటి ప్రముఖ నాయకులు పాల్గొని ఈ సమస్యలపై తమ ఆందోళన వ్యక్తం చేశారు.

# ఆత్మీయనేస్తం.. ఓ బంధం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః 'ఆత్మీయనేస్తం' వివాహ పరిచయవేదిక త్యాగరాయగానసభలో విజయవంతంగా జరిగింది. ఒంటరి మహిళలు, పురుషులు 'ఆత్మీయనేస్తం' సంస్థ ద్వారా కలిసి ఓ శాశ్విత వివాహ బంధంగా మారేందుకు వివాహపరిచయ వేదికలో సమావేశమయ్యారు. ఆత్మీయనేస్తం నిర్వాహకులు–దుర్గాభవాని,సిద్దం మాధవరావుతో పాటు ఆర్గనైజర్లు– దుర్గారావు, ప్రభాకర్, ఉమాశంకర్, చంద్రమౌళి, పద్మ, విశ్వనాథ్, జయమహాలక్ష్మి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 4నెలల క్రితం ప్రారంభమైన సంస్థలో సుమారు 150మందికి పైగా ఉన్న సభ్యులు ఉన్నారు. ఆత్మీయనేస్తంలో సుమారు 80మంది ప్రథమ వివాహపరిచయవేదికకు హాజరయ్యారు. తొలి వివాహవేదికపై మూడుజంటలు ఒకటయ్యాయని నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేసారు. 7989635080/8906161821నెంబర్‌కు మరిన్ని వివరాలకోసం సంప్రదించాలని నిర్వాంహకులు తెలిపారు.

# ఘనంగా చిత్తారమ్మ జాతర



గాజులరామారం మేజర్ న్యూస్ : 125 గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవాలయంలో అంగరంగ వైభవంగా స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డిలు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోరికలు నెరవేరుస్తూ కొలిచిన వారి కొంగుబంగారంగా భక్తులచే పూజలు పూజలందుకుంటున్న చిత్తారమ్మ దేవి అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాతరను ప్రతి సంవత్సరంలాగే విజయవంతం చేసేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఆలయ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్ నియోజకవర్గంలో స్వచ్ఛత-పరిశుభ్రతకు ప్రత్యేక దృష్టి

### సర్కిల్ ఎ.ఎం.హెచ్.ఓ. డా. వెంకటరమణ



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః గోషామహల్ నియోజకవర్గంలో స్వచ్ఛత-పరిశుభ్రతకు పెద్దపీటం వేస్తున్నామని, బస్తీ రోడ్లమీద ఉన్న చెత్తను తమ సిబ్బంది ఎప్పటికప్పుడు వాటిని ఎత్తివేసి,పరిసరాల పరిశుభ్రంగా ఉంచేందుకు పాటుపడుతున్నారని బల్దియా గోషామహల్ సర్కిల్ ఎ.ఎం.హెచ్.ఓ. డా. వెంకటరమణ అన్నారు. ఈ సందర్భంగా అబిడ్స్‌లోని సర్కిల్ కార్యాలయంను "మేజర్‌న్యూస్"కల్సినపుడు డా. వెంకటరమణ ,వారి సిబ్బంది చేపడుతున్న పనులకు సంబంధించిన పూర్తి వివరాలను వివరించారు. సర్కిల్‌లో దుకాణాదారులకు తప్పని సరిగ్గా ట్రేడ్ లైసెన్స్‌లను జారీ చేయడమేగాక, రెన్యూవల్‌కూడ చేపడుతున్నామని,బస్తీవాసులు ఏక్కడపడితే,అక్కడే చెత్తను పడవేయకుండా తమ పారిశుధ్య కార్మికులుసైతం బస్తీవాసులకు తగిన అవగాహన కల్పించి, తప్పని సరిగ్గా తమ ఇంటి చెత్తను ఇంటికి వచ్చే చెత్త వాహనాల్లోగాని, రిక్షాల్లోగాని వేయాలని,ఏక్కడపడితే అక్కడ రోడ్లమీద చెత్త పడవేయవద్దని ఆయన కోరారు.పరిసరాలు బాగుంటేనే,దోమలు వృద్ధి చెందవని,తమ సిబ్బందిసైతం చెత్త కుండీలవద్ద వైట్ పౌడర్‌ను చల్లుతున్నారని ఆయన తెలిపారు. సర్కిల్ ప్రాంతాల్లోగల హోటళ్లు, తినుబండరాలపైకూడా తమ సిబ్బంది ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి, తనిఖీలను నిర్వహిస్తున్నారని,హోటళ్ళలలో వండిన ఆహార పదార్థాలపట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని యాజమాన్యాలకు వివరించడం, అవసరం అయితే వారిని హెచ్చరించడం జరుగుతుందన్నారు. స్థానిక ప్రజలందరు పరిసరాల పరిరక్షణకు స్వచ్ఛత-పరిశుభ్రతకు ముందుకువచ్చి, తమ సిబ్బందికి తగిన సహకారం అందించాలని డా. వెంకటరమణ కోరారు.

## కన్నులపండుగగా శ్రీ మల్లికార్జున కళ్యాణం మహెూత్సవం



కొంపల్లి మేజర్ న్యూస్ : జగదిరిగుట్ట పోలాల బస్తి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున కళ్యాణం మహోత్సవం ఆదివారం కన్నులపండుగగా నిర్వహించారు. ఈ కళ్యాణ ఉత్సవంలో కాంగ్రెస్ నాయకులు ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలాల బస్తి మల్లికార్జున్ దేవాలయం కమిటీ ఐక్యంగా ఉండి చక్కటి దేవాలయం నిర్మించి భగవంతుని ప్రజలకు అందించినందుకు అభిన ందనలు తెలియజేశారు. శ్రీ మల్లికార్జున ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజాపాలన అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటుందని ప్రజలందరూ దేవుని దయవలన సుఖశాం తులతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇవ్వాలే కమిటీ మెంబర్స్ సుజిత్ దినేష్ రాకేష్ కృష్ణ మధు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హీరో నరేశ్‌కు శోభన్‌బాబు సిల్వర్‌క్రౌన్ 2025 బహుకరణ

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : తెలంగాణ శోభన్‌బాబు సేవాసమితి, శృతిలయ ఫౌండేషన్ ,సీల్‌వెల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సినీనటుడు శోభన్‌బాబు 89వ జయంతి సభ రవీంద్రభారతిలో రోజంతా ఘనంగా జరిగింది. శోభన్‌బాబు సిల్వర్ క్రౌన్ 2025 అవార్డును హీరో నరేశ్ కు బహుకరించి ఘనంగా సత్కరించారు. సహజనటి డా.జయసుధ,కోలేటి దామోదర్ గుప్త,పద్మారావు, లాల్‌బహదుర్ శాస్త్రి,సాయికామరాజు , డా.టి.జితేందర్‌రావు,కుసుమభోగరాజు, రఫీ, తదితరులు పాల్గొన్నారు.రాజువయ్యా మహారాజువయ్యా శీర్షికన శోభన్‌బాబు సంగీత విభావరిని ఈ సందర్భంగా నిర్వహించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఈ వేడుక జరిగింది.



## బన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన టి.డి.పి.నాయకురాలు సి.ఆర్.స్వరూపరాణి



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని విజయనగర్‌కాలనీ మహిళా మండలి ప్రాంతంలో టి.డి.పి. సీనియర్ గ్రేటర్ నాయకురాలు సి.ఆర్.స్వరూపారాణి ప్రత్యేకంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని,ఔన్నత్యాన్ని దేశ,విదేశాలకు చాటిచెప్పిన ఘనత కేవలం ఎన్టీఆర్ కే దక్కిందన్నారు.

## పోలీస్ నిఘా దిన పత్రిక డైరీని ఆవిష్కరించిన రాచకొండ కమీషనర్ జి. సుధీర్‌బాబు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పోలీస్ నిఘా దిన,మాస పత్రిక నూతన సంవత్సరం డైరీని రాచకొండ పోలీస్ కమీషనర్ జి. సుధీర్‌బాబు తన కార్యాలయంలో లాంఛనంగా దిన,మాస పత్రిక ఏడిటర్ కేమోజు శ్రీనివాస్‌తోకల్సి ఆవిష్కరించారు. అనంతరం కమీషనర్ జి. సుధీర్‌బాబు మాట్లాడుతూ పోలీస్ నిఘా పత్రిక పోలీసుల సాధక బాధలతోపాటు ఇతర అంశాలకు సంబంధించిన వార్తలను ప్రజలకు చేరవేయడంలో ఎంతో కీలకపాత్రను పోషిస్తుందన్నారు. సామాన్యులకుసైతం ఈ పత్రిక ఉపయోగపడేలా ఎంతో అందుబాటులో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పత్రిక అభివృద్ధికోసం అహర్నిశలు పాటుపడుతున్న పోలీస్ నిఘా దిన పత్రిక ఏడిటర్ కేమోజు శ్రీనివాస్,న్యూస్ ఏడిటర్ వసంత,అసిస్టెంట్ ఏడిటర్ ఎం. రాంమోహన్,ఎగ్జిక్యూటీవ్ ఏడిటర్ సిహెచ్. రవి,క్రైమ్ రిపోర్టర్ బి. హరిప్రసాద్‌లను కమీషనర్ జి. సుధీర్‌బాబు ప్రత్యేకంగా వారిని అభినందించారు.

## శ్రీ చిత్తారమ్మ దేవి స్వర్ణోత్సవాల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : శ్రీ చిత్తారమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలకు సందర్భంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి మూలమంత్ర జపము, దేవతహోమాలు, పూర్ణాహుతి పూజలో పాల్గొన్నారు. అనంతరం వారు వేద పండితుల అర్చనల మధ్య శ్రీ చిత్తారమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ చిత్తారమ్మ దేవి 50వ స్వర్ణోత్సవాల జాతరలో భక్తులు అధిక సంఖ్యలో రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో చిత్తారమ్మ దేవి జాతర రాష్ట్రం నలుమూలల తెలిసేలా ప్రయత్నం చేస్తానన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## ఎల్లవేళలా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమెల్సీ శంభీపూర్ రాజు




దుండిగల్ మేజర్ న్యూస్ : ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ, ఆ సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తానని ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఎమెల్సీ శంభీపూర్ రాజు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తానని తెలిపారు.

# పాత వస్తువులు ఆర్ఆర్ఆర్ సెంటర్‌కు అందచేయాలి

## కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్






మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : కాలనీలోని యజమానులు మీ ఇళ్ళలోని పనికి రాని పాత దుస్తులు, పాతపుస్తకాలు,ప్లాస్టిక్ సామాగ్రి, సీసాలు,పాత సైకిల్స్ తదితర వాటిని జీహెచ్ ఎంసీ ఆధ్వర్యంలో మౌలాలి వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ ఆర్ ఆర్ సెంటర్ కు అందచేయాలని మౌలా లి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ సూచించారు. జీహెచ్ఎంసీ మల్కాజిగిరి పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యం లో ఆదివారం మౌలాలి 138 డివిజన్ పరిధి లోని రాక్ హిల్స్ కాలనీలో స్వచ్ఛ సర్వే క్షణ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిబ్బందితో కలిసి స్థానికులకు రెడ్యూస్, రియూజ్,రీసైకిల్ (ఆర్ ఆర్ ఆర్) తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కాలనీలో స్థానికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..పర్యావరణానికి హానీ కలిగించే, మీ ఇళ్ళలో వినియోగంలో లేని పాత వస్తువులను పారిశుద్ధ్య సిబ్బందికి అప్పగించాలని కోరారు. నిరుపయోగంగా ఉన్న వస్తువులను ఆర్ ఆర్ ఆర్ సెంటర్ సిబ్బందికి అప్పగిస్తే ఆ వస్తువులు తిరిగి ఉపయోగించుకునేలా వస్తువుల తయారికి అప్ప గిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా 'ఆర్ఆర్ఆర్' గురించి ఆమె వివరించారు. ఈ చర్యలు చేపడితే ప్రతి వస్తువును తిరిగి విని యోగించుకోవచ్చునన్నారు. ఇలా చేస్తే ఇలాం టి వస్తువులతో ఇళ్ళలో అపరిశుభ్రత ఉండ దన్నారు.పరిసరాల పరిశుభ్రతకు జీహెచ్ఎం సీ అధికారులు, సిబ్బంది తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యలకు, కాలనీలోని ప్రతి ఒక్కరూ వారికి సహకరిం చాలని కార్పొరేటర్ కోరారు. ప్రజల సంపూర్ణ సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందన్నారు. రాక్ హిల్స్ కాలనీ వాసులు ముందుకొచ్చి, ఈ కార్యక్ర మాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్ చింత శ్రీనివాస్ మాట్లాడుతూ..మీ ఇంటిలోని చెత్తను, నిరుప యోగంగా ఉన్న వస్తువులు, పుస్తకాలు జీహెచ్ఎంసి సిబ్బందికి అందజేస్తే ఆర్ ఆర్ ఆర్ కేంద్రంలో ఉంచుతారని చెప్పారు. పేద విద్యార్థులు, అవసరం ఉన్నవారు ఉచితంగా ఈ పుస్తకాలు తీసుకోవచ్చని ఆయన చెప్పా రు. ప్రతి వస్తువును పునః వినియోగం చేస్తే పర్యావరణ సమతుల్యత బాగుంటుందన్నా రు. తద్వారా ప్రజలు కాలుష్యం బారిన పడ కుండా ఉంటారని, ఆర్థికంగా కూడా లాభపడ వచ్చని, పేదవారికి సహాయం చేసిన వారవు తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులచే ప్రతిజ్ఞ చేయించారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయ బోమని, జీహెచ్ఎంసి ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే ఇళ్ళలోని చెత్తను అందించి, వారికి ప్రతి నెలా రూ 100లు ఇస్తామని కాలనీ వాసులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రాక్ హిల్ కాలనీ అధ్యక్షుడు సాంబశివరావు, అసోసియేషన్ సభ్యులు భారతి,రవి, పద్మావతి తదితరులు పాల్గొన్నా రు.

# కృష్ణసాయి కాలనీలో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని కృష్ణసాయి కాలనీలో ఆదివారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసు లు నూతనంగా కడుతున్న అపార్ట్ మెంట్స్ కోసం ఏర్పాటు చేస్తున్న హైటెన్షన్ లైన్ పను లను ఆపించి, తమకు ఇబ్బంది కలుగకుండా చూడాలని కోరారు. దీనికి కార్పొరేటర్ వెంటనే స్పందించి, ట్రాన్స్ కో అధికారులకు ఫోన్ చేశారు. కాలనీ ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా మెయిన్ రోడ్డు పైన చెత్త పేరుకు పోవడంతో జీవీపీని వెంటనే తొలిగించాలని ఫోన్ ద్వారా సంబంధిత మున్సిపల్ అధికారులను, కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రాజేందర్, పిచ్చయ్య, సుజాత, లక్ష్మి, వినోద్, మురళి, నందు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి : కోలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : చిత్తారమ్మ దేవి అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం 125 గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న దేవాలయ స్వర్ణోత్సవ వేడుకల కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజక్కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, కోలన్ శ్రీనివాస్ రెడ్డి ,డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ , సిద్దనోల సంజీవరెడ్డి, పాలకృష్ణ, రాజేందర్ రెడ్డి, బల్ రెడ్డి అవిజె హన్మంతు, శ్రీధర్ వర్మ, శ్రీకాంత్, వేణు గౌడ్ నరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శక్తినగర్‌లో ఆర్వి ఉమెన్స్ క్లినిక్ వారి ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

## పెద్ద ఎత్తున హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్న మహిళలు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని శక్తి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్‌లో ఆర్వి ఉమెన్స్ క్లినిక్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత ఉమెన్స్ హెల్త్ చెకప్ శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. పెద్ద ఎత్తున కాలనీల వాసులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో శక్తినగర్, ఓంకార్‌నగర్, అనురాధ కాలనీ, మల్లికార్జుననగర్, రేడియో కాలనీ, ఇంజనీర్స్ కాలనీ, శ్రీ కృష్ణనగర్, తిరుమల కాలనీ, యశోదరనగర్ కాలనీల మహిళలు పాల్గొని తమ ఆరోగ్య పరీక్షలను చే యించుకున్నారు. ప్రముఖ గైనకాలజిస్ట్ ఆర్వి ఉమెన్స్ క్లినిక్ వైద్య నిపుణులు డా. ఎ. మనోజ్ఞ స్వయంగా పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగిన సూచనలు సలహాలు అందజేశారు. కాలనీల వాసుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆర్వి క్లినిక్ వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని శక్తినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్బనగోని అజయ్ యాదవ్ తెలిపారు. కాలనీ సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తద్వారా ఎప్పటికపుడు తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కాలనీల వాసులు తమ ఇంటి తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఈ సందర్భంగా అబ్బనగోని అజయ్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శక్తినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్బనగోని అజయ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎండి ఖాదర్, ట్రెజరర్ కె. కిష్టయ్య, ఉపాధ్యక్షులు వంగాల రాంరెడ్డి, సంతోష్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు కాసర్ల వెంకట్‌రెడ్డి, ఏనుగు సుధాకర్‌రెడ్డి, పాశం సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జింకపల్లి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ లచ్చిరెడ్డితో కలిసి ఎంపి ఈటలను కలిసిన దుర్గా సాయినగర్ కాలనీ వాసులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో దుర్గా సాయి నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం మాల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలోనెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కాలనీ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి, సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఎంపి ఈటెల కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డితో పాటు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఎంపిని శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ముత్యాలు, ట్రెజరర్ యాదగిరిగౌడ్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఎల్లయ్య, నాయకులు శ్యాంకుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు సంస్కృతి సాహితీ సేవాట్రస్టు ప్రథమ వార్షికోత్సవం...



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః తెలుగు సంస్కృతి సాహితీ సేవాట్రస్టు , ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్సు2025 ప్రథమ వార్షికోత్సవం ఘనంగా జరిగింది.ప్రముఖ సమజాసేవకుడు కొండపి యస్.వి. గణేష్ బాబు ( డాక్టర్ కేఎన్ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఛైర్మెన్ )అధ్యక్షతన జరిగింది. శ్రీపుల్లేటికుర్తి ప్రసాద్అన్నపూర్ణమ్మ కళ్యాణ మండపం (విజయవాడ)లో ఈ వేడుకలు జరిగాయి. ఆధ్యాత్మికవేత్త శ్రీశివస్వామి,పెదగాడి మోహన రవిశంకర్ (భీమవరం. ప్రముఖ పంచాగకర్త), డా.పిట్లంపల్లి రామలింగాచారి, అయోధ్య శ్రీరామ పాదుకల రూపకర్త బంగారు తాతారావు(విస్సోట్రస్ట్ వ్యవస్థాపకులు), శ్రీమానేపల్లి భానుమూర్తి(విశ్రాంత ప్రధానోపాధ్యాయులు), రాంబాబు(ఫిలిం రైటర్), మల్లికార్జున్, నరసింహాచారి, దవి రామబ్రహ్మం తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. షెర్లి(అభి నృత్యకూచిపూడి శాల), నందిని((త్రిపుర నృత్య భారతి క్లాసికల్ డాన్స్ అకాడమీ, హైదరాబాద్)ల నృత్యప్రదర్శన సమ్మోహన పరిచింది.భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పని , వాటిని కాపాడుకోవాలని సభకు అధ్యక్షత వహించిన కొండపి యస్.వి. గణేష్ బాబు పేర్కొన్నారు. శ్రీశివస్వామి మాట్లాడుతూ మన ఆధ్యాత్మిక సంపద, సంప్రదాయాల గొప్పతనాన్ని వివరించారి, సనాతన ధర్మం శాశ్వితమైందన్నారు. దైవభక్తి పెంచుకోవాలని సందేశమిచ్చారు. ట్రస్టు నిర్వాహకులు మాచవరం గౌరీశంకర్ మాట్లాడుతూ వివిధ రంగాల్లో ప్రతిభావంతులను గుర్తించి అవార్డులు, సత్కారాలు చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఈ వివరాలను .కొండపి యస్.వి. గణేష్ బాబు ఓ పత్రికాప్రకటనలో పేర్కొన్నారు.

# కనుల పండుగగా శ్రీశ్రీశ్రీ మేడాలమ్మ కేతమ్మ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం



కొంపల్లి మేజర్ న్యూస్ : 126 జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దుమ్ నగర్ పొలాల బస్తీలో గల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ మేడాలమ్మ కేతమ్మ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కన్నుల పండుగగా జరిగిన మేడాలమ్మ కేతమ్మ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. స్వామివారి చల్లని కృపా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, నాయకులు జైహింద్, పావులు గౌడ్, నరసింహ, జయకృష్ణ, ఆలయ కమిటీ అధ్యక్షులు సుజిత్, ఉపాధ్యక్షులు రాజు, ట్రెజరర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు తాజా కూరగాయలు, పండ్లు అందించాలి : శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ : వినియోగదారులకు తాజా కూరగాయలు, పండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని శంభీపూర్ క్రిష్ణ నిర్వాహకులకు సూచించారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దుండిగల్ మున్సిపాలిటీ 26వ వార్డు మల్లంపేట్ కె.వి.ఆర్ వ్యాలీలో నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ ఇన్ ఫీల్డ్ (ఫ్రూట్, వెజిటేబుల్స్) షాప్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యజమానులు, కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# కాలనీలో సమస్యలను పరిష్కరించాలి

## కార్పొరేటర్ ఉప్పలపాటికి శ్రీరంగాపురం కాలనీ వాసుల వినతి

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగాపురం కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగాపురం కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై తమను కలవడం జరిగిందని, కాలనీలో తలెత్తిన డ్రైనేజీ, మంజీరా మంచినీటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పీఏసీ ఛైర్మెన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, మంజీర మంచినీటి వసతిని మెరుగుపరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం కాలనీ అధ్యక్షుడు కేశవ్, కాలనీ వాసులు షాబుద్దీన్, శ్రీధర్, సుబ్బారావు, కొండల్ రావు, రాంగోపాల్,సత్యనారాయణ, రెడ్డి నాయక్, అనంత రామ్ చారి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర గంజాయి సరఫరాదారుడిని పట్టుకున్న సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు,చాదర్‌ఘాట్ పోలీసులతోకల్సి అంతర్‌రాష్ట్ర గంజాయి సరఫరాదారుడిని పట్టుకుని,అతనివద్దనుంచి సుమారు 15లక్షన్నర విలువైన 62 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి. పాటిల్ కాంతిలాల్ సుభాష్ తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....మహరాష్ట్ర చంద్రపూర్‌లోని నర్సింగ్‌పూర్‌కు చెందిన రాజు అలియాస్ జాట్ రాజు (35)రామగుండంలో ఐస్‌క్రీమ్ అమ్ముతుంటాడు. ఇతను ఒరిస్సాకు చెందిన సుభాష్‌నుంచి గంజాయిని కొనుగోలుచేసి, తెలిసిన వారికి అధిక ధరకు అమ్ముతుంటా దన్నారు. ఈనెల 18వ తేది టాస్క్‌ఫోర్స్ పోలీసులకు అందిన సమాచారం మేరకు రామగుండంనుంచి రైలులో కాచిగూడ స్టేషన్‌కు గంజాయిని సుమారు 15లక్షలన్నర విలువైన డ్రై గంజాయిని తెలిసిన వారికి నల్లండ చౌరస్తాగల పోస్టాఫీస్ ప్రాంతంలో అమ్ముతున్నట్లు తెలియడంతో, టాస్క్‌ఫోర్స్,చాదర్‌ఘాట్ పోలీసులతోకల్సి చాకచక్యంగా వ్యవహారించి, నిందితుడిని పట్టుకుని, అతనివద్దనుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం చాదర్‌ఘాట్ పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. తెలిపారు. ఇతనిమీద వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కేసును టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈస్ట్ జోన్ అదనపు డి.సి.పి.టి. స్వామి, మలక్‌పేట్ ఏ.సి.పి. జి.శ్యామ్‌సుందర్,టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదాబాబు, చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ ఎం. రాజు.డి.ఐ. జి.సైదులు, ఎస్.ఐ.లు పి. సాయిరాం,కెస్.కె. కవిఉద్దీన్,పి.సి.లు ఎం. మధు,సయ్యద్ మహ్మద్ అజీజ్,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు బాలు ఆర్టిస్ట్ చిత్ర నివాళి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా, ఎన్టీఆర్ ఘాట్ వద్ద నిర్వహించిన నివాళి కార్యక్రమంలో, ప్రముఖ చిత్రకారుడు బాలు ఆర్టిస్ట్ రూపొందించిన ఎన్టీఆర్ చిత్రాల ప్రదర్శన ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంది.బాలు ఆర్టిస్ట్, తన చిత్రాల ద్వారా ఎన్టీఆర్ అద్భుతమైన నటనా ప్రస్థానాన్ని చిత్రించారు. మహాభారతం, రామాయణం వంటి మహాకావ్యాలలో ఎన్టీఆర్ గారు పోషించిన పాత్రలను తన కళాకృతులలో అద్భుతంగా పొందుపరచారు. ప్రతి చిత్రం, ఎన్టీఆర్ చారిత్రక పాత్రలను జీవితంలాగే ప్రతిబింబిస్తూ, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ ప్రదర్శన, ఎన్టీఆర్ గారి అభిమానులకు, కళాప్రియులకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఎన్టీఆర్ గారి జీవితం మరియు కళాకృతులను ఈ విధంగా స్మరించుకోవడం చాలా అర్థవంతమైనదని నిర్వాహకులు పేర్కొన్నారు.

# యూసఫ్ గూడ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ రమేష్ మృతి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: నిత్యం చిరునవ్వులు చిందిస్తూ, అందరితో కలిసి మెలిసి ఉంటూ అందరిలో కలిసిపోయే వ్యక్తి యూసఫ్ గూడ ధ్రజ్యోతి రిపోర్టర్ ఎర్రం రమేష్. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందారు. సోమవారం ఉదయం పోస్ట్ మార్టం అనంతరం బౌతిక కాయాన్ని వెంగళ రావు నగర్ లోని అతను నివాసం ఉంటున్న ఇంటికి తీసుకువెళ్ళి అక్కడి నుంచి అతని స్వస్థలం ఏపీ, గుంటూరులోని నరసరావుపేట దగ్గర జొన్నలగడ్డకు తీసుకువెళతారు. రమేష్ ని ఆసుపత్రి లో చేర్చిన నాటి నుంచి వివిధరకాల ప్రాంతాల రిపోర్టర్స్ రమేష్ బాగోగులకోసం సందర్శిస్తూ కుటుంబసభ్యులకు బరోస కల్పించారు. ఆరోగ్యంగా రమేష్ తిరిగి వస్తారని అందరు భావించినప్పటికీ రమేష్ మృతి చెందడం అందర్నీ బాధించింది. రమేష్ ప్రస్తుతం యూసుఫ్ గూడ ఏరియా ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గా, మధురా నగర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ రిపోర్టర్ గా పనిచేస్తున్నాడు. గతంలో దాదావు 12 ఏళ్ళ పాటు ఈనాడులో బేగంపేట ఏరియా రిపోర్టర్ గా పనిచేశారు.ఆయన గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ సభ్యుడు కూడా. రమేష్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన మృతికి స్థానిక రాజకీయనాయకులు, జప్మా సభ్యులు, సంతాపం తెలియచేసారు.

# విద్యార్థులకు గంజాయి విక్రయిస్తున్న ముఠా

## ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మత్తు పదార్థాలను నియంత్రించేందుకు పోలీసులు, ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఏదో రకంగా డ్రగ్స్ సరఫరా మాత్రం కొనసాగుతూనే ఉంది... ఎక్కడో ఓ చోటు నిత్యం డ్రగ్స్, గంజాయి పట్టుపడుతున్నాయి. తాజాగా మాదాపూర్లో గంజాయి, హాష్ ఆయిల్ కలకలం రేపింది. 830 గ్రాముల గంజాయి, 14 గ్రాముల హాష్ ఆయిల్ ఆదివారం ఉదయం టాస్కోర్స్ పోలీసులు సీజ్ చేశారు. సాఫ్ట్వేర్ ఇంజనీర్లే టార్గెట్గా గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. మాదాపూర్, శేరిలింగంపల్లి, గచ్చిబౌలి, కొండాపూర్, నానక్రామ్గూడలో విద్యార్థులకు గంజాయి అలవాటు చేసిన గ్యాంగ్.. మాదాపూర్ సిద్దిఖీనగర్లో గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఎన్డీపీఎస్ యాక్ట్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నల్లమట్టితో సొమ్ము చేసుకుంటున్న ఇటుకబట్టి వ్యాపారులు

▶▶ అనుమతులు లేకున్న యదేచ్ఛగా రాత్రివేళలలో నల్లమట్టి తరలింపు ▶▶ వాల్టా చట్టానికి తూట్లు, చూసిచూడనట్లుగా రెవెన్యూ, మైనింగ్ అధికారులు ▶▶ ప్రభుత్వ ఆదాయానికి గండి







కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 19): చెరువులలో ఉన్న సారవంత మైన నల్ల మట్టి వ్యాపారంతో లక్షలు సంపాదిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా యదేచ్ఛగా రాత్రి వేళలలో కుంటలు, చెరువుల నుండి నల్లమట్టిని తరలించి ఇటుక బట్టి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. కందుకూరు మండలం నేదునూరు రెవెన్యూ పరిధిలో దొర్లకుంట నుండి ఇటుకబట్టి వ్యాపారి ఇటుకల తయారి కోసం గుట్టు చప్పుడు కాకుండా రాత్రివేళలలో టిప్పర్లతో తరలించి డంపు చేస్తున్నాడు.

★చూసిచూడనట్లుగా రెవెన్యూ, మైనింగ్ అధికారులు:

రాత్రి వేళలలో మట్టి తరలిస్తూ... వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని రైతులు, ఆయా గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమ మట్టి ఆగడాలు పెరిగిపోయాని అంటున్నారు.పంట పొలాలలకు ఉపయోగపడే సారవంతమైన మట్టిని ఇలా తరలించడం సంబంధిత గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

★ ప్రభుత్వం ఆదాయానికి గండి:

:- ప్రకృతి సంపదను కొల్లగొడుతూ లక్షల్లో విలువైనా మట్టిని సొమ్ము చేసుకుంటూ.. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని చెరువు మట్టి అక్రమ రవాణపై చర్యలు తీసకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా : బీజేపీ మండల అధ్యక్షుడు యాధిష్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 19): ప్రతి బీజేపీ కార్యకర్తకు అండగా ఉంటామని మండల అధ్యక్షుడు టి యాధిష్ అన్నారు.శనివారం మండలంలోని మన్సాన్ పల్లి చౌరస్తాలో యాధిష్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యాధిష్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకొని గడికోటపై బీజే పీ జెండా ఎగురవేస్తామని తెలిపారు. బీజేపీలో కష్టపడి పనిచేసే ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు ఇచ్చి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం పని చేయాలని సూచించారు. అంతకు ముందు వివిధ గ్రామాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు నూతనంగా నియమితులైన యాధిష్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు పాపయ్యగౌడ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి, చేవెళ్ల పార్లమెంటరీ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి మహేశ్వరం బీజేపీ అధ్యక్షుడిని సన్మానిస్తున్న నాయకులు అయిల్ల యాదయ్య గౌడ్, గిరిజన మోర్చా అధికార ప్రతినిధి దేశ్యా నాయక్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాసాని వెంకటేశ్, బి జేవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాసాని శ్రీనివా గౌడ్, మాజీ ఎంపీటీసీలు కుందె వెంకటేశ్, పోతర్ల సుదర్శన్ యాదవ్, మాజీ సర్పంచ్లు బస్వ శ్రీశైలం గౌడ్, బుగ్గని శంకర్, కాసుల సురేశ్, మాజీ మండల అధ్యక్షుడు మాధవచారి, మండల ప్రధాన కార్యదర్శి నందీశ్వర్ ,ముత్యం, శ్రావణ్, యాదయ్య, అంజయ్య కృష్ణ, ఉపేందర్, ,యాదగిరి, శ్రీనివా తదితరులు పాల్గొన్నారు.

# నా ఊపిరి ఉన్నంత వరకు సబితమ్మతోనే

-బీఆర్ఎస్‌పార్టీని వీడే ప్రసక్తే లేదు -పుకార్లను షికార్లను నమ్మోద్దు

-రైతులందరికి రుణమాఫీ చేయాలి -డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 19) : నా ఊపిరి ఉన్నంత వరకు సబితమ్మతోనే ఉంటానని, బీఆర్ఎస్ పార్టీని వీడేది లేదని డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న ప్రచారం అవాస్తవమని, నా ఊపిరి ఉన్నంత వరకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితమ్మతోనే ఉంటానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తనకు ఎంతో గౌరవం ఇచ్చి జిల్లా స్థాయి పదవీ ఇచ్చిందని, అలాంటి పార్టీని వీడే ప్రసక్తేలేదన్నారు. కావాలనే తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తనకు రాజకీయ భవిష్యత్తు కల్పించిన సబితమ్మ నాయకత్వంలోనే పనిచేస్తానని అన్నారు. షాబాద్‌లో జరిగిన రైతు దీక్షలో తనకు అవమానం జరిగిందని, స్టేజీపైకి పిలువలేదని తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారని తెలిపారు. నాపై వస్తున్న పుకార్లను, షికార్లను నమ్మోద్దని, సబితమ్మ ఎక్కడ ఉంటే అక్కడ ఉంటానని తెలిపారు. కాంగ్రెస్‌ప్రభుత్వం రైతులకు రైతుభరోసా కింద రూ. 15వేలు ఇస్తానని, రూ. 12వేలకు కుదించడం ఏమిటని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ కొంతమంది రైతులకే వచ్చిందని, రైతులందరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుపక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉన్ననని, త్వరలో 2వేల మంది రైతులతో సభ నిర్వహిస్తానని తెలిపారు. ఈసమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ నర్సింలు, మాజీ ఎంపీటీసీ రవీందర్, నాయకులు మాధవ్‌రెడ్డి, రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఈనెల 21,22 తేదీలలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు పరిశీలన



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 19): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీల నలో భాగంగా ఈ నెల 21,22వ తేదీలలో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన వారి దరఖాస్తుల కోసం వార్డులో నివసించే వారికి వార్డు సభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. 21వ తేదీ మంగళవారం రోజున రాగన్నగూడ, మునగనూర్, కోహెడ, తొర్రూర్,బ్రాహ్మణపల్లి,22వ తేదీ బుధవారం రోజున తుర్కయంజాల్, కమ్మగూడ, ఇంజాపూర్,ఉమర్ ఖాన్ గూడ వార్డు కార్యాలయంలో లబ్దిదారుల దరఖాస్తులను పరిశీలిస్తామని తెలిపారు.అదే విధంగా దరఖాస్తూ చేసుకోని వారు ఎవరైనా ఉంటే వారి కుటుంబ సభ్యుల పూర్తి ఆధారలతో దరఖాస్తూ చేసుకోవాలని తెలిపారు.

## యువత క్రీడల్లో ప్రతిభ కనభర్చి గుర్తింపు తేవాలి

సీఐ కృష్ణంరాజు, గ్రామ పెద్దలు గొరెంకల రమేష్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 19): యువత క్రీడల్లో ప్రతిభ కనభర్చి గుర్తింపు తీసుకరావాలని గ్రీన్ ఫార్మాసిటీ సిఐ కృష్ణంరాజు, గ్రామ పెద్దలు గోరెంకల రమేష్‌లు అన్నారు. కందుకూరు మండలం సాయిరెడ్డిగూడ గ్రామంలో ఆదివారం ఎస్‌పీజీ ప్రీమియర్ క్రికెట్ లీగ్ సీజన్ 5 ప్రారంభోత్సవం కార్యక్రమంలో సీఐ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... క్రీడలతో శారీరక ధారుద్యంతో పాటు, మానసిక దృడత్వం కలుగుతాయని అన్నారు. గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. సోదర భావంతో కలిసిమెలసి ఆటలు ఆడాలని పేర్కొన్నారు. క్రీడలలో గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. యువతకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఈసందర్భంగా రమేష్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పంతు నాయక్, మాజీ సర్పంచ్ బుక్క మహేష్, మాజీ వార్డు సభ్యులు గోరెంకల రామకృష్ణ, పెద్దలు, యువకులు చిందం శ్రీనివాస్, కొంగళ్ల శ్రీను, శకర, గదగూటి శేఖర్, నర్సింహ, ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ, యువకులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ముందుకు సాగుదాం

▶▶ నోముల కౌండిన్య సంఘం నాయకులు

▶▶ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 19) : గౌడస్తుల సమస్యల పరిష్కారం కొరకు ఐక్యంగా ముందుకు సాగుదామని నోముల కౌండిన్య సంఘం నాయకులు అన్నారు. ఆదివారం నోముల గ్రామంలో కౌండిన్య సంఘం నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కౌండిన్య సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీలు, సంఘాలు వేరు వేరుగా ఉన్న గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించుకునేందుకు కలిసి పనిచేద్దామని తీర్మానించారు. ప్రభుత్వం ఇచ్చే అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఆర్థికంగా బలపడి రాజకీయ అవకాశాలను చేజిక్కించుకుందామన్నారు. ఈ సమావేశంలో కౌండిన్య సంఘం సభ్యులు దూసరి సదానందం గౌడ్, చెరుకు బుగ్గయ్య గౌడ్, దండు బాలయ్య గౌడ్, దేవేందర్ గౌడ్, దుబ్బాకుల వెంకటస్వామి గౌడ్, పాశం వెంకటేష్ గౌడ్, బాల్‌రాజ్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, దూసరి బాల్‌రాం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఈరమళ్ల భాస్కర్ గౌడ్, దండు రమేష్ గౌడ్, దూసరి శ్రీనివాస్ గౌడ్, దండు శ్రీకాంత్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, దూసరి భానుప్రకాశ్ గౌడ్, సతీష్ గౌడ్, దండు చందు గౌడ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మెన్‌గా యాదిరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 19) :కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మెన్‌గా మల్కాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాధి బక్కారెడ్డి యాదిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మెన్ పొన్నం అశోక్‌గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా బక్కారెడ్డి యాదిరెడ్డి మాట్లాడుతూ.... తనకు రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించడం సంతోషకరమని తెలిపారు. న్యాయవాధుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్వర్‌కుమార్‌గౌడ్, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ప్రభుత్వ చీప్ వీప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, నియోజకవర్గం ఇంచార్జీ భీంభరత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# సిటీ పోలీస్ కమిషనరేట్‌లోకి 573 మంది ఏఆర్ కానిస్టేబుళ్లు

## సిఏఆర్‌హెడ్ క్వార్టర్స్‌లో పనిచేస్తున్న ఏఆర్ కానిస్టేబుళ్లు ట్రాన్స్‌ఫర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బంజారాహి ల్స్ రోడ్డు నెం.12లోని ఐ.సి.సి.సి. భవనం ఆడిటోరియంలో ఆదివారం 573 సి.ఏ.ఆర్. కానిస్టేబుళ్ళతో ప్రత్యేకంగా ఇంటరాక్షన్ సెషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ పాల్గొన్నారు. గత కొన్ని రోజుల క్రితమే నగర పోలీస్ కమీషనర్ సి.ఏ.ఆర్.లో విధులు నిర్వహిస్తున్న 573 కానిస్టేబుళ్ళలను నగర పోలీస్ కమీషనరేట్‌లోని వివిధ విభాగాలకు అటాచ్ చేస్తూ తగిన ఉత్తర్వులు జారీచేయగా, ఇప్పటికే ఎంతో మంది కానిస్టేబుళ్ళు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆదివారం ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనరేట్‌లోని వివిధ విభాగాల్లో విధుల్లో చేరిన వారందరికి నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఆడిటోరియంలో ప్రత్యేకంగ నగర పోలీస్ కమీషనర్ ఆధ్వర్యంలో "ఇంటరాక్షన్ సెక్షన్" కార్యక్రమం జరిగింది. హైదరాబాద్ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ,ఇతర విభాగాల పనితీరును మరింత మెరుగుపరిచేందుకుగాను నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ పేట్లబుర్జులోని సి.ఏ.ఆర్. హెడ్‌క్వార్టర్స్‌లో పనిచేస్తున్న 573 మంది ఏ.ఆర్. కానిస్టేబుళ్ళను(మహిళా కానిస్టేబుళ్లు-223,పురుషులు 350) హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లోని మొత్తం 71 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించేందుకు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తగిన ఆదేశాలు జారీ చేశారు. సి.ఏ.ఆర్. కానిస్టేబుళ్ళలో 71 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లకు 284 మందిని, ట్రాఫిక్ విభాగానికి 225 మందిని, స్పెషల్ బ్రాంచ్‌కు 25 మందిని, టాస్క్‌ఫోర్స్ విభాగానికి 25 మందిని,హెచ్ న్యూకు 8 మందిని,సైబర్ క్రైమ్ విభాగానికి ఆరుగురుని అటాచ్‌చేస్తూ నగర పోలీస్ కమీషనర్ తగిన ఉత్తర్వులు జారీ చేశారు. కార్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 450 మంది సివిల్ కానిస్టేబుళ్ళను,873 మంది సి.ఏ.ఆర్. కానిస్టేబుళ్లుకూడ విధులకు హాజరు అయ్యారు. అందనగా మరో 200 మంది కానిస్టేబుళ్ళను, మరో 100 మంది కానిస్టేబుళ్లను డ్రైవర్లుగా,అదనంగా 10 ప్లాటూన్లకు కేటాయించిన తర్వాత,మిగిలిన 573 మందిని నగరంలోని వివిధ పోలీసు స్టేషన్లకు, ట్రాఫిక్ ,ఇతర విభాగాలకు అటాచ్‌చేస్తూ అక్కడ ఉన్న కొన్ని ఖాళీలను భర్తీ చేస్తూ,సివిల్ పోలీసులు విధులకు వీరితో మరింత చేయూతను అందించేందుకు ఎంతో దోహదం చేస్తుందని నగర పోలీస్ కమీషనర్ వివరించారు. వీరందరి సుముఖత,ట్రాక్ రికార్డులను పరిశీలించి,సీనియారిటీ ఆధారంగా అటాచ్‌మెంట్ చేస్తూ,వారికి పోలీసింగ్ చట్టాలు,పౌరులతో ఏలా సంభాషించాలి అనే వివిధ అంశాలపై వారికి మూడు వారాలపాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈసందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ మాట్లాడుతూ మీరందరు సివిల్ పోలీసులతో మమేకమై పనిచేయాలని,మీరంతా చాలా సహనంతో,వివిధ వర్గాల ప్రజలమధ్య పనిచేయాల్సి వస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ నగరం రాజధాని కావడంవల్ల శాంతిభద్రతలను కాపాడుకోవడం మనందరి ముఖ్య కర్తవ్యమని,సివిల్ పోలీసు విధుల్లో చేరిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇది కేవలం అటాచ్‌మెంట్ మాత్రమేనని,వారికి సీనియారిటీ లేదా విభాగం మార్పిడి హక్కులు ఉండవని,పోలీస్ స్టేషన్లలో పెట్రోలింగ్ ,ప్రాథమిక విధులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్న సివిల్ పోలీసులకు కొరతను అధిగమించడానికి ఈ విధంగా అటాచ్‌మెంట్ చేస్తున్నామనిన ఆయన తెలిపారు. హైదరాబాద్ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ,నగరంలో శాంతిభద్రతలను అదుపులో ఉంచాలని,నేరాలను అరికట్టాలని వారికి సూచించారు. అందువల్ల నేరాల నివారణకు పెట్రోలింగ్ను పెంచాల్సిన అవసరం ఎంతో ఉందని,నగరాన్ని ప్రశాంతంగా ఉంచినప్పుడే,మన రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని, జి.డి.పి.కూడ పెరుగుతుతందని,మన రాజధాని హైదరాబాద్ నగరానికి మంచి పేరు వస్తుందన్నారు. అందుకోసమే హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లోని వివిధ విభాగాలను బలోపేతం చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని,మీరు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నందున నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నగర అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్,జాయింట్ సి.పి. పరిమళ హనా నూతన్,సి.ఏ.ఆర్. హెడ్ క్వార్టర్స్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తితోపాటు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఐషిక నృత్య ప్రదర్శన



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ప్రముఖ న్యాయవాది బి అనిల్ బాబు కుమార్తె ఐషిక నిత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. సిరిమువ్వ డాన్స్ అకాడమీ మాస్టర్ సుధీర్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్రపతి భవన్ లో జరిగిన నృత్య ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఐషిక నృత్య ప్రదర్శన ఆద్యంతం ఆసక్తికరంగా కొనసాగింది. ఐషిక నృత్యం చేస్తున్నంతసేపు ప్రేక్షకులు చప్పట్లతో చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం చిన్నారి ఐషిక ను అభినందించారు.

# ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ మరమ్మతులు చేస్తాం

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి దివంగత డా.నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) ఘాట్ నిర్వహణపై ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంపై హెచ్ఎండీఏ అధికారులతో మాట్లాడి సమాచారం తీసుకున్నానని, ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని, బాధ తప్త హృదయంతో తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. నందమూరి తారకరామారావు ఘాట్ నిర్వహణ బాధ్యతలు హెచ్ఎండీఏ పరిధిలో ఉన్నాయి కాబట్టి తానే స్వయానా బాధ్యత తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆయన దృష్టికి తీసుకువెళ్లి, ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతులు, సుందరీకరణ పనులు వెంటనే చేపట్టేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను చేపట్టేలా తాను పూర్తి బాధ్యత తీసుకుంటానని తెలిపారు.

## ఎంపీ ఈటల రాజేందర్

# ప్రజలకు ప్రేరణ కలిగించే నాయకుడు

## డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, ప్రజల కష్టాలను అర్థం చేసుకొని, బాధ్యతగా స్పందించే నాయకుడని, ఆయన ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, వేగంగా పరిష్కారం చేయడానికి కృషి చేస్తారని డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. ఈటల రాజేందర్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించి, ఆర్థిక శాఖ ఆరోగ్యశాఖ మంత్రిగా ప్రజల మన్ననలు పొందారన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం 24/7 పని చేస్తున్న ఆయన, ప్రతి ఒక్కరిని సమానంగా పరిగణిస్తూ, సహనం మరియు సమ న్యాయంతో నిర్ణయాలు తీసుకుంటారన్నారు. అతను వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి, ప్రజల కోసం కష్టపడి పనిచేస్తుంటారని, ఈటల రాజేందర్ గారి నాయకత్వం తాత్కాలిక పరిష్కారాలకు కాకుండా, దీర్ఘకాలిక అభివృద్ధికి దోహదం చేస్తుందని . ఆయన పట్ల ప్రజలందరికీ నమ్మకం విశ్వాసం ఉందని అన్నారు. ఈటల రాజేందర్ చర్యలు ప్రతిభావంతంగా ప్రజలను ప్రేరణ కలిగిస్తూనే ఉంటాయని డా. ఓరుగంటి అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలో పేతానికి కృషి చేయాలి

## హనుమంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ బలో పేతానికి కృషి చేయాలని, ఎల్లవేళలా ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా సెక్రటరీగా ఎన్నికైన కోటేశ్వరమ్మకి హనుమంత్ రెడ్డి సూచించారు. ఆదివారం బాచుపల్లిలోని కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డిలను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా సెక్రటరీ కోటేశ్వరమ్మ కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కే హెచ్ ఆర్, కె ఎస్ ఆర్, రాజశేఖర్ రెడ్డిలు కోటేశ్వరమ్మను అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ లీడర్ మేడ్చల్ మల్కాజ్గిరి కొలన్ బాల్ రెడ్డి, మౌలేశ్వరరావు, యోగా టీచర్ రమా తదితరులు పాల్గొనడం జరిగింది.

# అఖిల భారతీయ కోలి ముదిరాజ్ జాతీయ కార్యవర్గ సమావేశం




నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అద్వర్యంలో అఖిల భారత కోలి ముదిరాజ్ జాతియ ముదిరాజ్ మహాసభ ఎగ్జిక్యూటివ్ సమావేశం ఆదివారం మాజీ ఎమ్మెల్సీ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ల అద్వర్యంలో తూర్పున హోటల్, కావూరి హిల్స్, మాదాపూర్ హైదరాబాద్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి అఖిల భారతీయ కోలి ముదిరాజ్ జాతీయ అధ్యక్షులు, గుజారాత్ రాష్ట్ర మంత్రి కున్వర్జీ భాయ్ బవాలియా జీ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అంతే కాకుండా తెలంగాణాలో ముదిరాజ్ ల ప్రధాన సమస్య అయినా బిసి-డి నుండీ బిసి-ఏ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నీ రాష్ట్ర కోలి, ముదిరాజ్, ముత్తరసిలు పాల్గొన్నారు.